జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 15 సంచిక 129 విశాఖపట్నం ఆదివారం 15 జనవరి 2023 8 పేజీలు వెల : 5.00










సంక్రాంతి సందర్భంగా నేడు మా కార్యాలయంనకు
సెలవు. కావున రేపు సంచిక వెలువడదు.
పున:దర్శనం మంగళవారం - ఎడిటర్

# తెలుగు రాష్ట్రాల్లో భోగి శోభ..

## ఊరూరా, ఇంటింటా భోగి మంటలు..




తెలుగు వారి పెద్ద పండుగల్లో ఒకటి సంక్రాంతి. నాలుగు రోజులు జరుపుకునే ఈ పండుగలో తొలిరోజైన భోగి ప్రత్యేకమైనది. భోగభాగ్యాలు తెచ్చే తెలుగు వారి భోగి అంటే.. చలి మంట మాత్రమే కాదు. ప్రతి సంవత్సరం సూర్యుడు మకర రాశిలోకి వెళ్లే ముందురోజు భోగి పండుగ జరుపుకుంటారు. అలా చలికి టాటా చెబుతారు. ఈ మంటల్లో ఇళ్లలోని పాత వస్తువులు, విరిగిపోయిన మంచాలు, కుర్చీలు, వాడని వాటిని వేసేస్తారు. అలా.. ఇంట్లో దరిద్రం వదిలిపోతుందని నమ్ముతారు. భోగి నుంచి ఇళ్లలో పండుగ కళ వస్తుంది. తెలుగు లోగిళ్లు సరికొత్తగా కళకళలాడుతాయి. బంధువులు, స్నేహితులతో తెలుగు పల్లెల్లో.. పండుగ వాతావరణం కనిపిస్తుంది. ఇక ఇళ్ల ముందు రంగుల ముగ్గులు, గడపలకు మామిడితోరణాలు, పిల్లల తలపై రేగి పండ్లు వేస్తూ ఇచ్చే దీవెనలు, ఆకాశాన్ని వర్ణ రంజితం చేసే గాలిపటాలు.. ఇలా భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ నాడు తెలుగు రాష్ట్రాల్లో ఉండే ఆనందమే వేరు.

తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. తెలుగు లోగిళ్లలో కొత్త సందడి నెలకొంది. పల్లెలన్నీ పండుగ సందడి చేస్తున్నాయి. పల్లె, పట్నం అన్న తేడా లేకుండా తెలుగు రాష్ట్రాల్లో భోగి మంటలు మండుతున్నాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా భోగిమంటల చుట్టూ ఆడిపాడుతూ సంబురాలు జరుపుకుంటున్నారు. విజయవాడలో ఘనంగా భోగి సంబరాలు ఘనంగా మొదలయ్యాయి. భోగి మంటలు వెలిగించారు నగర వాసులు. మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఇంటి దగ్గర భోగి సందడి నెలకొంది. భోగి వేడుకల్లో వెల్లంపల్లి పాల్గొన్నారు. హరిదాసులు, గంగిరెద్దులు సందడి చేస్తున్నాయి.

## వందే భారత్ - సికింద్రాబాద్ టు విశాఖకు రూ.1720 మాత్రమే..

హైదరాబాద్ - రేపటి నుంచి పట్టాలపై పరుగులు తీయనున్న సింకింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ప్రయాణ ఛార్జీలను రైల్వే శాఖ వెల్లడించింది. విశాఖ - సికింద్రాబాద్ మధ్య ఒక్కరికి చైర్ కార్ ధ రూ. 1,720 , ఎగ్జిక్యూటీవ్ క్లాస్ ధర రూ. 3,170. అలాగే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు ఒక్కరికి రూ. 905 (ఛైర్ కార్), రూ. 1775 (ఎగ్జిక్యూటివ్ క్లాస్) ఇక సికింద్రాబాద్ నుంచి రాజమండ్రికి రూ. 13 65 (ఛైర్ కార్), భోజన సదుపాయం వద్దనుకుంటే ఛార్జీలు తగ్గుతాయి..
























## స్నేహ టీవీ- ప్రజాపాలన క్యాలెండర్ ఆవిష్కరించిన పొత్తూరి



నరసాపురం, జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి) :స్నేహ టీవీ-ప్రజాపాలన తెలుగు దినపత్రిక 2023 నూతన క్యాలెండరును స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పలువురు నియోజకవర్గ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గ్రంధి ఇంట ఘనంగా సంక్రాంతి సంబరాలు



భీమవరం, జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఇంట శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యుల మధ్య ఈ సంబరాలు అత్యంత వేడుకగా నిర్వహించగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, ఆయన సోదరులు బాలాజీ, చల్లారావులు తెల్లవారుజామున భోగిమంట వెలిగించారు. అనంతరం మురళి కోలాటాన్ని, గంగిరెద్దుల విన్యాసాన్ని తిలకించారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి కుటుంబం కూడా ఆర్థికంగా బలోపేతం కావాలని, తద్వారా సమాజ అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు, అధికారులకు శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవో ప్రతులను దహనం చేసిన తెదేపా నేతలు



నరసాపురం, జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన సంక్రాంతి పండుగ ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన భోగి మటలలో ప్రతిపక్షాలను కట్టడి చేస్తూ వైసిపి ప్రభుత్వం జారీ జీవో నెంబర్ ఒకటి ప్రతులను దహనం చేశారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి అని నినాదాలు చేస్తూ జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. అనంతరం పొత్తూరి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో రాక్షస పాలన అంతంకావాలని ప్రజలకు సంక్రాంతి వెలుగులు రావాలని కోరుతూ భోగిమంటల్లో జీవో కాపీలను దహనం చేస్తున్నామని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాల వారి సభలు, సమావేశాలు, రోడ్డు షోలను అడ్డుకునేందుకు బ్రిటిష్ కాలం నాటి చీకటి జీవోను బూజు దులిపి దొడ్డి దారిన జారీ చేశారని దీనిని వ్యతిరేకిస్తూ హైకోర్టు కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ చేసిన తప్పును తెలుసుకొని జీవోను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, పట్టణ యువత అధ్యక్షుడు బర్రె మురళి, పార్టీ సీనియర్ నాయకులు అధికారి అనంతరామారావు, పొన్నాల నాగబాబు, తాడివాడ రమేష్ బాబు, కోరాడ పాపారావు, తమరాపు వెంకటేశ్వరరావు, మల్లాడి మూర్తి, అప్పన రమేష్, ఎండి మౌలాలి ఖాన్, కొలచన శ్రీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన క్యాలెండరు ఆవిష్కరించిన నాయకర్




నరసాపురం, జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి) :స్నేహ టీవీ-ప్రజాపాలన తెలుగు దినపత్రిక 2023 నూతన క్యాలెండరును పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన పాఠకులకు, యాజమాన్యానికి నాయకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ వాతాడి కనకరాజు, పార్టీ నాయకులు బందెల రవీంద్ర, పులి భుజంగరాయలు, యడ్లపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంక్రాంతి కానుక

## ఉజ్వల గ్యాస్ ఉచిత కనెక్షన్లు పంపిణీ...





భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 14 :ఆనందపురం మండలం వెల్లంకి గ్రామం లో ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు,విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం వెల్లంకి గ్రామం లో బిజేపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ చేతులు మీదుగా ఈ రోజు 14-1-2023, శనివారం ఉదయం వెల్లంకి గ్రామం లో ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి కానుక గా ప్రతి కుటుంబానికి కట్టెల పొయ్యి ఉ ండకుండా,గ్యాస్ పొయ్యి ఉ ండాలని,ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ ఉచిత పథకం ఉద్దేశమని కిసాన్ మోర్చ ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు పి.జానికేశ్వర రావు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్జల గ్యాస్ కనెక్షన్లు అన్నీ గ్రామ పంచాయతీ ల వారిగా నిరుపేదలకు,ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా పంపిణీ చేయడం చాలా శుభ పరిణామం అని అన్నారు. వెల్లంకి బూత్ స్థాయి అధ్యక్షులు పి. సాయి రమేష్ మాట్లాడుతూ ఆనందపురం మండలంలో నిరుపేద కుటుంబాలకు 800 పైగా కుటుంబాలు అప్లై చేశారని భీమిలి రూరల్,పద్మనాభం మండలం లో ఈ మూడు మండలాల్లో 1000 పైగా అప్లై చేసిన వారందరికీ ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా సంక్రాంతి సందర్భంగా ఇండియన్ గ్యాస్ డీలర్ ఏ.వి. సుబ్బా రాజు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు,ఆనందపురం,భీమిలి, పద్మనాభం మండలాల్లో నిరుపేద కుటుంబాలకు ఇండియన్ గ్యాస్ ద్వారా ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ ఉచిత కనెక్షన్ మంజూరు చేయించిన, సుబ్బరాజు కి బిజేపి నాయకులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు.

## భోగిమంటల్లో చీకటి జీవో ప్రతులు దగ్ధం చేసిన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు




రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: రాజ్యాంగ వ్యతిరేక బద్ధుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన చీకటి జీవో వన్ రద్దు చేయాలని కోరుతూ టిడిపి ,జనసేన ,సిపిఐ ,సిపిఎం కాంగ్రెస్ ,ఆమ్ ఆద్మీ ,సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ ,బీఎస్పీ తదితర ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక సోమలమ్మ గుడి సెంటర్ భోగిమంటల్లో చెత్త బుట్టలు పట్టుకుని ఆ చెత్త బుట్టలో జీవ ప్రతులను వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అప్రాజస్వామిక వ్యతిరేక పోరాట కమిటీ ప్రముఖ న్యాయవాది ముప్పాల సుబ్బారావు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు దేశభక్తులను అరెస్టు చేయడానికి ఉద్యమాలు ఉండకూడదని ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం 1861 లో చట్టం తీసుకొచ్చారని దీనిని మరల జగన్మోహన్ రెడ్డి తీసుకురావడ%శీ% దారుణమని ఆయన విమర్శించారు. హిట్లర్, ముసోలిన్ ను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ముప్పాళ్ళ సుబ్బారావు విమర్శించారు.రూరల్ ఎమ్మెల్యే,రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాజ్యాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని తొందరలోనే ఆయనకు తగిన బుద్ధి చెప్తారని చీకటి పాలన ముగిస్తుందని ఆయన అన్నారు .జనసేన జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు జరుగుతున్నాయని వాటికి భయపడిన జగన్మోహన్ రెడ్డి చీకటి జి వో తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ టిడిపి సీనియర్ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర , పవన్ బస్ యాత్ర,సిపిఐ రామకృష్ణ పోరాటాల యాత్రకు భయపడిన జగన్ జివో తీసుకొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ప్రజా ఉద్యమం చేపడతామని అప్పారావు పిలుపునిచ్చారు .ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాటిపాక మధు , సిపిఎం నాయకులు రాజులోవ, న్యూ డెమొక్రసీ జోజి కిరణ్, జట్లు లేబర్ అధ్యక్షులు కె.రాంబాబు, సిపిఐ నాయకుడు వి.కొండలరావు, వై శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్ని కృష్ణ,నగర అధ్యక్షులు రెడ్డి మణి,జనసేన నగర కోఆర్డినేటర్ అనుశ్రీ సత్యనారాయణ, సేపేని రమణమ్మ, ఎడ్ల లక్ష్మి, సప్పా రమణ, వెంకట్రావు, అప్పలనాయుడు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్దలతో భోగి వేడుకలు



రొంపిచర్ల ప్రజా పాలన ప్రతినిధి (జనవరి 14): పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలంలోని శనివారం భోగి పండుగను ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున గ్రామాలలో పెద్ద ఎత్తున భోగి మంటలు వేసుకున్నారు. మహిళలు తమ ఇళ్ళ ముందు రంగురంగుల ముగ్గులు వేసి భోగి పండుగకు స్వాగతం పలికారు. హరిదాసుల సంకీర్తనలతో, గంగిరెద్దుల విన్యాసాలతో ఈ పండుగ ఘనంగా జరిగింది. పిల్లలకు తల్లిదండ్రులు రేగి పండ్లతో తలంటు స్నానాలు చేయించారు. మహిళలు, పెద్దలు తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలను ధరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు స్వగ్రామాలకు వచ్చి స్నేహితులతో సరదాగా గడిపారు. ఈ పండుగ పురస్కరించుకుని గ్రామాలలో ఆటలపోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. పిల్లలు తమ స్నేహితులతో కలసి గాలిపటాలు ఎగురవేశారు. రొంపిచర్లకు చెందిన ప్రముఖ వేదపండితులు సాగి రామకృష్ణశర్మ ఈ పండుగ విశిష్టత గురించి వివరించారు.

## నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి నెట్టెం రఘురాం మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్





రుద్రవరం జనవరి 15 ప్రజాపాలన ప్రతినిధి జగ్గయ్య పేట నియోజకవర్గ పరిధి నందిగామ మండలలో రుద్ర వరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సృష్టికర్త నంద మూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్య క్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి నెట్టెం రఘురాం జగ్గయ్య పేట మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో పెద్దలు మాట్లాడుతూ నందమూరి తారక రా మారా వు తెలుగు ప్రజలకు సేవ చేయాలనే స దుద్దేశంతో 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థా పించి తెలుగు ప్రజలను చైతన్యపరిచి 9 నెలల కాలం లో తెలుగుదేశం పార్టీ ద్వారా అధికారాన్ని చేపట్టి అ ధికారం ద్వారా పేదవాడికి పక్కా గృహ వ్యవస్థను తీ సుకొచ్చి ఎన్నో గృహాలు నిర్మించాడు జనతా వస్త్రాల పంపిణీ సమాజంలో వెనకబడిన వర్గాల కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ వ్యవస్థను తీసుకొచ్చి తద్వారా వెనకబడిన వర్గాలకు రాజ్యాధికారం చేరువ చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు నందమూరి తారక రాముని శతజయంతి ఉత్సవాలే వేదికగా తెలుగుదేశం పార్టీ పటిష్టతకు పునాదికావా లని రాబోయే ఎన్నికల్లో రథసారథి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ విజ యమే ఆయనకి నిజమైన నివాళి అవుతుందనీ పెద్ద లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలతె లు గుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి, గింజుప ల్లి శ్రీనివాసరావు, కొంకపాక వెంకట నరసయ్య పాల్గొన్నారు


SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

G20 भारत 2023 INDIA | Azadi Ka Amrit Mahotsav | PM Gati Shakti National Master Plan for Multi-Modal Connectivity | Indian Railways



# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంక్రాంతి కానుక

**ప్రారంభోత్సవం**

# వందే భారత్ ఎక్స్‌ప్రెస్

## సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు

ప్రారంభించువారు

## నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి

(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

**తేది : 15 జనవరి, 2023**

**సమయం : ఉ. 9.30 గం.కు | సికింద్రాబాద్ రైల్వే స్టేషన్**



### సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు ముఖ్యాంశాలు

- భారతదేశపు 8వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, ఆత్మనిర్భర్ భారత్ క్రింద దేశీయంగా తయారు చేయబడినది.
- 700 కి.మీ. దూరం కవర్ చేసేందుకు ప్రయాణ సమయం సరాసరి 12 గంటల నుండి 8 గంటల 30 నిమిషాలకు తగ్గించబడుతుంది.
- 160 kmph గరిష్ఠ వేగంతో చేరేందుకు సమర్థవంతమైనది.
- ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య అనుసంధానత పటిష్టపరుస్తుంది మరియు తదుపరి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తుంది.
- ఉత్తమ ప్రయాణానికి ప్రపంచ శ్రేణి లక్షణాలు అంటే – సౌకర్యవంతమైన, ఎర్గానమిక్ రిక్లైనింగ్, దివ్యాంగ్‌జన్ ఫ్రెండ్లీ సీట్లు, కవాచ్ ఎనేబుల్డ్ సేఫ్టీ, వాటంతట అవే ముడుచుకుని తెరుచుకునే ఫుట్ స్టెప్స్‌తో ఆటోమేటిక్ డోర్స్ ఉంటాయి.
- ఉత్తమ ట్రెయిన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కొరకు లెవల్-II సేఫ్టీ ఇంటిగ్రేషన్ సర్టిఫికేషన్
- చక్కని హీట్ వెంటిలేషన్ మరియు ఎయిర్ కండీషనింగ్ కంట్రోల్
- $360^0$ రొటేషనల్ సీట్స్ అండ్ ఇన్ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్

| 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | | ↓ స్టేషన్లు ↑ | 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | |
|---|---|---|---|---|
| బయలుదేరుట | చేరుట | | బయలుదేరుట | చేరుట |
| 05:45 | ---- | విశాఖపట్నం | ---- | 23:30 |
| 07:55 | 07:57 | రాజమండ్రి | 20:58 | 21:00 |
| 10:00 | 10:05 | విజయవాడ | 19:00 | 19:05 |
| 11:00 | 11:01 | ఖమ్మం | 17:45 | 17:46 |
| 12:05 | 12:06 | వరంగల్ | 16:35 | 16:36 |
| ---- | 14:15 | సికింద్రాబాద్ | 15:00 | ---- |

నడిచే రోజులు : ఆరు రోజులు (ఆదివారం మినహా)

### వీరి సమక్షంలో

**డా॥ తమిళిసై సౌందర్య రాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె. చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్వినీ వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మమ్మల్ని అనుసరించండి : /RailMinIndia

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

**భారతీయ రైల్వేలు**
www.indianrailways.gov.in

# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 15, జనవరి 2023


## హిజాబ్, హలాల్, లవ్ జిహాద్ తప్ప తల్లీబిడ్డల మరణాలు పట్టవా?

"ధనిక రాష్ట్రం–అధ్వాన్న సూచికలు:కర్ణాటక నివేదిక" అంటూ డెక్కన్ హెరాల్డ్ దినపత్రిక 2022 డిసెంబరు ఏడవ తేదీన ఒక విశ్లేషణను ప్రచురించింది. దానిలో కొన్ని అంశాల సారం ఇలా ఉంది. వర్తమాన సంవత్సర బడ్జెట్‌లో కర్ణాటక ప్రభుత్వం ఆరోగ్య శాఖకు 5.8, విద్యకు 12.9 శాతం కేటాయించింది. ఇది జాతీయ సగటు 6, 15.2 శాతాల కంటే తక్కువ. దేశ తలసరి సగటు రాబడి రూ. 1.51 లక్షలు కాగా కర్ణాటకలో రూ. 2.49 లక్షలుగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ ప్రకటించిన 2021 ఆకలి సూచిక దేశ సగటు 47 కాగా కర్ణాటకలో 53 ఉంది. తమిళనాడు 66, కేరళ 80 పాయింట్లతో ఎగువున ఉన్నాయి. ఐదు దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే తలసరి రాబడిలో తెలంగాణా తరువాత కర్ణాటక రెండవ స్థానంలో ఉంది. కానీ ఆకలి సూచికలో మాత్రం రాజస్థాన్‌కు దగ్గరగా ఉందని పేర్కొన్నారు. ఇలాంటి స్థితిలో దీన్ని, ఇతర మానవాభివృద్ధి సూచికల గురించి ఆలోచించాల్సిన బిజెపి పెద్దలు వాటిని విస్మరించి రాష్ట్ర ప్రజలకు తక్షణం కావాల్సింది లవ్ జీహాద్ నిరోధం అని, అందుకు గాను తమను ఎన్నుకోవాలని చెబుతున్నారు. ఏ విత్తనం వేస్తే ఆ చెట్టుకు అవే ఫలాలు వస్తాయి. ధనిక రాష్ట్రాలలో ఒకటైన కర్ణాటక దానికి అనుగుణంగా వివిధ సూచికల్లో లేదు. దక్షిణాది రాష్ట్రాలలో 2020 సమాచారం ప్రకారం కొన్ని సూచికలు ఇలా ఉన్నాయి. కేరళతో పోలిస్తే తల్లీ, పిల్లల మరణాలను తగ్గించేందుకు కర్ణాటక ప్రభుత్వం చేయాల్సిన పనులెన్నో ఉండగా దాని ఊసు లేకుండా మీ పిల్లలను లవ్ జీహాద్ నుంచి రక్షిస్తామని బిజెపి నేతలు చెబుతున్నారు. అంటే వారికి సున్నితమైన అంశాలను రెచ్చగొట్టి ఓట్లు పొందటం మీద ఉన్న శ్రద్ధ తల్లీ, పిల్లల సంక్షేమం మీద లేదన్నది వేరే చెప్పనవసరం లేదు. కర్ణాటక ఇతర సూచికల్లో కూడా అంత ఘనమైన రికార్డేమీ లేదు. 2019 సూచిక ప్రకారం మానవాభివృద్ధి సూచికలో 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను మూడు తరగతులుగా వర్గీకరించారు. వాటిలో కర్ణాటక మధ్యతరహా జాబితాలో 0.683తో ఐదవ స్థానంలో, మొత్తంలో 19వ స్థానంలో ఉంది. దేశ సగటు 0.646కు దగ్గరగా ఉంది. కేరళ 0.782తో ప్రథమ స్థానంలో ఉంది. కర్ణాటక స్థానాన్ని మెరుగుపరచటం అనే ఎజెండా బిజెపికి లేదు. దేశంలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో కర్ణాటక ఒకటి. ఇక ఐ.టి రంగంలో దేశానికి రాజధానిగా, మేథో కేంద్రంగా ఉంది. అలాంటి చోట 60 శాతం మంది పిల్లలు పదకొండవ తరగతిలో చేరకుండానే చదువు మానివేస్తున్నారు. 2021–22 వివరాల ప్రకారం తమిళనాడులో 81, కేరళలో 85 శాతం మంది పన్నెండేళ్ల పాటు విద్య నేర్చుకున్నవారు ఉండగా కర్ణాటకలో 40 శాతానికి మించి లేరు. వారి చదువు సంధ్యల గురించిగాక లవ్‌జీహాద్ గురించి బిజెపి తల్లిదండ్రులకు చెబుతున్నది. మే నెలలో జరగాల్సిన అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న బిజెపి అక్కడ రెండు ఇంజన్ల గురించి చెప్పటం లేదు. ఎందుకంటే రెండు ఇంజన్లు పని చేస్తున్నా అక్కడ స్థితి ఎలా ఉందో చూశాము. అందువలన దాని కేంద్రీకరణ అంతా హిజాబ్, హలాల్, లవ్ జీహాద్ మీదనే ఉంది. మెజారిటీ హిందువులను మనోభావాలతో సంతుష్టీకరించి ఓటు బాంకును ఏర్పాటు చేసుకోవాలని చూస్తున్నది. ఇటీవల కర్ణాటక వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మాండ్యలో జరిగిన సభలో మాట్లాడుతూ అయోధ్యలో రామాలయాన్ని నిర్మించిన, కాశీ, కేదారనాథ్, బదరీనాథ్‌లను అభివృద్ధి చేసిన నరేంద్రమోడీ కావాలా? టిప్పు సుల్తాన్ను గొప్పగా చూపిన వారు కావాలో తేల్చుకోవాలని ఓటర్లను కోరారు. ఆ తరువాతే కొనసాగింపుగా రాష్ట్ర నేత నళిన్ లవ్‌జీహాద్ నివారణకు బిజెపిని ఎంచుకోవాలన్నారు. కర్ణాటకలో హిజాబ్ వివాదాన్ని ముందుకు తెచ్చిన తీరుతెన్నులను చూశాము. దాని వలన రాష్ట్ర జిఎస్‌డిపి పెరగలేదు, ఉపాధి అవకాశాలు రాలేదు, ధరలు తగ్గలేదు గానీ జనాల బుర్రలు ఖరాబు చేశారు. వచ్చే ఎన్నికల్లో దానిపని అది చేస్తుంది. ప్రభుత్వ హిజబ్ నిషేధాన్ని హైకోర్టు సమర్ధించింది. దాని మీద సుప్రీం కోర్టులో అప్పీల్‌కు వెళ్లగా గతేడాది అక్టోబరులో ఇద్దరు సభ్యుల బెంచ్‌లో ఒకరు సమర్ధించగా మరొకరు తిరస్కరించటంతో అది పెద్ద డివిజన్ బెంచ్‌కు వెళ్లింది. దాని మీద తీర్పు వచ్చే వరకు నిషేధం కొనసాగుతుంది. ఈలోగా అసెంబ్లీ ఎన్నికలు ముగుస్తాయి. హిజాబ్ వివాదం కొనసాగింపుగా హలాల్‌ను ముందుకు తెచ్చారు. ప్రతిపక్షంలో ఉన్న వారు అధికార పక్షం అంగీకరించకపోతే కొన్ని అంశాలపై ప్రైవేటు బిల్లులు పెట్టటం, వాటి మీద జనంలో చర్చ రేపటం తెలిసిందే. కానీ అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వారు ప్రైవేటు బిల్లులు పెట్టటం ఏమిటి? అదీ అలాంటిదే. ఒక పెద్ద నాటకం, దానిలో భాగంగానే బిజెపి ఎంఎల్‌సి రవి కుమార్ హలాల్ ధృవీకరణ పత్రాల జారీ మీద ఒక బిల్లును పెడతానని ప్రకటించారు. ముస్లిం సంస్థలు హలాల్ పత్రాల జారీకి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. ఒక నిర్ణీత అధికార వ్యవస్థను ఏర్పాటు చేసేంత వరకు ముస్లిం సంస్థలు ధృవీకరణ పత్రాల జారీ నిలిపివేయాలని కోరనున్నట్లు వార్తలు. దీని గురించి ఇంతకు ముందు రవికుమార్ గవర్నర్‌కు లేఖ రాశారు. ప్రభుత్వమే హలాల్ పత్రాలను జారీ చేస్తే ఖజానాకు ఐదువేల కోట్ల మేరకు రాబడి వస్తుందని దానిలో పేర్కొన్నట్లు వార్తలు. మరొకవైపు హలాల్ మాంస ఉత్పత్తులను బహిష్కరించాలని అనేక హిందూత్వ సంస్థలు పిలుపునిచ్చాయి. ముస్లిమేతరులకు అమ్మవద్దని కెఎఫ్‌సి, మెక్‌డొనాల్డ్ దుకాణాల ముందు ధర్నాలు కూడా చేశారు. సర్టిఫికెట్ల జారీ మీద నిషేధం వేరు, హలాల్ మాంసం మీద నిషేధం వేరు అన్న సంగతి తెలిసిందే. బిజెపి ప్రజాప్రతినిధి సర్టిఫికెట్ల మీద నిషేధం పెట్టాలని కోరుతుండగా సంఘపరివార్ తెరవెనుక ఉండి నడిపిస్తున్న సంస్థలు అసలు మాంసాన్నే నిషేధించాలని రోడ్లకు ఎక్కుతున్నాయి. దీంతో కొన్ని పత్రికలు హలాల్ మాంసం మీద నిషేధం విధించే దిశగా కర్ణాటక బిజెపి సర్కార్ ఉన్నట్లు వార్తలు ఇచ్చాయి. అవన్నీ బిజెపికి కొమ్ముకాసేవే కనుక అంతరంగం ఎరగకుండా అలా రాసినట్లు భావించలేము. పోనీ వాటిని ప్రభుత్వం స్పష్టంగా ఖండించిందా అంటే అదీ లేదు, అందుకనే అనేక అనుమానాలు తలెత్తాయి.

నిజానికి ఇది మనోభావాలతో ఆడుకొనే దుష్ట ఎత్తుగడ తప్ప మరొకటి కాదు. ప్రతి మతానికి కొన్ని క్రతువులు ఉన్నాయి. కొన్ని మతాలకు చెందిన వారు లేదా కొన్ని సామాజిక తరగతులు, ఒక మతంలోనే భిన్న క్రతువులను పాటించేవారు మాంసాహారం తినకూడదనే నిషేధం ఉంది. ఇస్లాం ఆచారాలు, నిబంధనల ప్రకారం తయారు చేసిన ఆహారం మాత్రమే తినాలని, అలా లేనిదాన్ని తినకూడదని ఆ మతంలో నిషేధించారు. అందుకే ఇది తినవచ్చు అని చెప్పేందుకు గాను హలాల్ ధృవీకరణ పత్రం ఉందని ఉత్పత్తుల మీద ముద్రిస్తున్నారు. అరబ్బు దేశాలలో హలాల్ పత్రాల జారీకి చట్టబద్ధమైన సంస్థలు ఉంటాయి. మన దేశంలో అలాంటివి లేవు. హలాల్ సర్టిఫికెట్, మతం పేరుతో వసూలు చేస్తున్న పెద్ద మొత్తాలను విద్రోహ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారంటూ హిందూ జనజాగృతి సమితి (హెచ్‌జెఎస్) పేరుతో ఉన్న సంస్థ ప్రతినిధులు ఆరోపణలు చేస్తున్నారు. ఇస్లాం మత ఆచారం ప్రకారం తయారైన ఉత్పత్తులను తినాలా లేదా అన్నది ఇతర మతస్థులు ఎవరికి వారు నిర్ణయించుకోవచ్చు. దాని మీద బలవంతం ఏమీ లేదు. కానీ దీన్ని కూడా వివాదం చేశారు. గతంలో మాంసం మీద మాత్రమే అలాంటి సర్టిఫికెట్ ఉండేదని, ఇప్పుడు అనేక ఉత్పత్తులకు వాటిని జారీ చేస్తున్నారన్నది బిజెపి, హిందూత్వ శక్తుల దుగ్ధ. హలాల్ చేసినట్లు తాము చెప్పిందే తినాలి. లేనిది తినకూడదని ఇస్లామిక్ మతం చెబుతున్నది. దాన్ని అనుకరిస్తున్న లేదా అనుసరిస్తున్న కాషాయ దళాలు హలాల్ మాంసం తినకూడదని, అమ్మకూడదని చెబుతున్నాయి. ఒకే నాణానికి బొమ్మ బొరుసూ అంటే ఇదే కదా!

# కుటుంబ కంపెనీలూ ఆరాధనా గణాలూ!

భారత ప్రజాస్వామ్యమా, కుశలమా? ఈ ప్రశ్నను మనం అడగలేము. ఎందుకని? ఇటీవలి సంవత్సరాలలో మన ప్రజాస్వామ్య ఆరోగ్యం బాగా కృశించిపోయింది. దేశీయ ప్రాజ్ఞులే కాదు, విదేశీ విజ్ఞులూ వక్కాణిస్తున్న సత్యమిది. ఈ మహాపతనానికి సంబంధించిన ఒక అంశంపై చూపవలసిన శ్రద్ధను బహుశా, ఎవరూ చూపడం లేదేమో?! పార్టీ వ్యవస్థ కూలిపోవడమనే దృష్టి కోణం నుంచి మన విషాద భారతాన్ని పరిశీలించవలసి ఉంది. నిజానికి పత్రికా స్వేచ్ఛపై దాడులు, స్వతంత్ర రాజ్యాంగ సంస్థల నిర్వీర్యత, ఎన్నికల నిధులపై గోప్యత మొదలైన వాటి కంటే పార్టీ వ్యవస్థ అనారోగ్యమే భారత ప్రజాస్వామ్య దుస్థితికి బలమైన సంకేతం, స్పష్టమైన ఆనవాలు. తమిళనాడు ముఖ్యమంత్రి ఇటీవల తన మంత్రిమండలిలోకి సొంత కుమారుడిని తీసుకోవడమే అందుకొక దృష్టాంతం. యువ పాఠకులకు ఇదొక సాధారణ విషయమనిపించవచ్చుగానీ, సుదీర్ఘ జ్ఞాపకాలు ఉన్నవారికి స్టాలిన్ చర్య, ద్రవిడ మున్నేట్ర కఝగం సంస్థాపక ఆదర్శాలకు పూర్తిగా విరుద్ధమైనదని తప్పక తోస్తుంది. తమిళ అస్తిత్వాన్ని ఎలుగెత్తి చాటిన ఒక మహోద్యమం నుంచి ప్రభవించిన పార్టీ డిఎంకె. హిందీ భాషా రాష్ట్రాల రాజకీయ, సాంస్కృతిక పెత్తనాన్ని విజయవంతంగా ఢీకొన్న ఉద్యమ పార్టీ అది. తమిళ సంస్కృతీ వైభవానికి ప్రత్యేక గౌరవ మన్ననలు, తమిళ ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణ అనేవి ఆ మహోద్యమ ప్రాథమిక లక్ష్యాలు. కులం, జెండర్‌పై ఉత్తరాది నేతల ప్రాబల్యంలో ఉన్న కాంగ్రెస్ కంటే భిన్న, ప్రగతిశీల దృక్పథం డిఎంకె పురోగతికి ఇతోధికంగా తోడ్పడ్డాయి. 1967లో అధికారంలోకి వచ్చిన డిఎంకె, అప్పటి వరకు ఉన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల కంటే మరింత సంక్షేమ ఆధారిత పాలనను అందించింది. సాంస్కృతిక స్వాభిమానానికి ప్రతీకగా, సాంఘిక సంస్కరణల అగ్రగామిగా తమిళ ప్రజల గౌరవాదరాలను డిఎంకె సముపార్జించుకుంది. కుటుంబ వ్యాపార సంస్థ అయ్యే ఆలోచన దానికి ఏ కోశానా లేదు. సంస్థాపకుడు సిఎన్ అన్నాదురై అకాల మరణానికి గురి కాకుండా ఉన్నట్టయితే డిఎంకె అటువంటి ఒక ఆదర్శప్రాయ ప్రజాస్వామిక పార్టీగా వెలుగొందుతుండేదేమో?! ఆ ద్రావిడ పార్టీని ఒక కుటుంబ సంస్థగా మార్చివేసిన 'ఘనత' అన్నాదురై తరువాత ముఖ్యమంత్రి అయిన ముత్తువేల్ కరుణానిధిదే. కుమారుడు స్టాలిన్‌ను తన రాజకీయ వారసుడుగా ఆయన తీర్చిదిద్దారు. పార్టీ సంస్థాపకులు ఊహించని రీతిలో కరుణానిధి ఆ పార్టీని కొత్త మార్గంలో ముందుకు తీసుకు వెళ్లారు. వంశపారంపర్య పాలనను ప్రోత్సహించిన ప్రధాన ప్రాంతీయ పార్టీ డిఎంకె ఒక్కటే కాదు. పంజాబ్‌లో అకాలీదళ్ కూడా అదే పని




చేసింది. ఈ పంజాబీ పార్టీకి డిఎంకె కంటే కూడా చాలా పూర్వ చరిత్ర ఉన్నది. సిక్కుల అస్తిత్వ సంరక్షణ అనే ప్రధాన లక్ష్యంతో అకాలీదళ్ ఆవిర్భవించింది. వ్యవస్థాపకుల ఆశయాలకు భిన్నంగా ప్రకాష్ సింగ్ బాదల్ నాయకత్వంలో అకాలీదళ్ ఒక కుటుంబ పార్టీగా మారిపోయింది. శివసేన, తెలంగాణ రాష్ట్ర సమితి కూడా అదే మార్గంలో సాగుతున్నాయి. కుమారుడిని మంత్రిని చేయడంలో స్టాలిన్ నిస్సందేహంగా ఉద్ధవ్ ఠాక్రే, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుల నుంచి ప్రేరణ పొంది ఉంటారు. ఇక ఉత్తరాది పార్టీలు ఎస్‌పి, ఆర్జెడి, ఆర్‌ఎల్‌డి మొదలైన వాటిని చూద్దాం. 'సామాజిక న్యాయ' సాధనకు నిబద్ధమైన పార్టీలివి. అయితే పార్టీ నాయకత్వం తండ్రి నుంచి కుమారుడికే దక్కడంతో ఇవి తమ తొలినాటి లక్ష్య స్ఫూర్తిని కోల్పోయాయి. మహోన్నత చరిత్ర గల భారత జాతీయ కాంగ్రెస్ ఇందిరాగాంధీ నాయకత్వంలో ఒక కుటుంబ పార్టీగా మారిపోకుండా ఉన్నట్టయితే పైన ప్రస్తావించిన పార్టీలు కుటుంబ వారసత్వ రాజకీయాలలో ఘనాపాటీలుగా పరిణమించేవి కావేమో? నేటి కాంగ్రెస్‌కు, స్వాతంత్ర్యోద్యమానికి సారథ్యం వహించిన నాటి కాంగ్రెస్‌కు సాదృశ్యం ఏమైనా ఉంటే పేరులో మాత్రమే సుమా! మిగతా అన్ని విషయాలలోనూ చాలా చాలా వ్యత్యాసమున్నది. ఆ తేడాలు పూడ్చలేని అగాధాలే. నాటి కాంగ్రెస్ మహోన్నత నాయకుడి కటుంబ చరిత్రను చూస్తే ఆ వాస్తవం విశదమవుతుంది. మహాత్మా గాంధీకి నలుగురు కుమారులు. స్వాతంత్ర్య పోరాటంలో నలుగురూ జైలుకు వెళ్లారు. అయితే ఏ ఒక్కరూ స్వతంత్ర భారతదేశంలో మంత్రులు కాదుకదా పార్లమెంటు సభ్యులు కూడా కాలేదు. కావాలని ఆరాటపడలేదు. రాజకీయాలలోకి రావాలని గాంధీ ఆఖరి కుమారుడు దేవదాస్ గాంధీని జవహర్ లాల్ నెహ్రూ ఆహ్వానించారు. దేవదాస్ తిరస్కరించారు. 'హిందుస్థాన్ టైమ్స్' ఎడిటర్ గానే ఉండిపోయారు. 1949లో సోవియట్ యూనియన్‌కు భారత రాయబారిగా దేవదాస్‌ను పంపాలని నెహ్రూ ప్రతిపాదించారు. దేవదాస్ ఆసక్తి చూపలేదు. ఆ మరుసటి సంవత్సరం కేంద్ర కేబినెట్ లోకి దేవదాస్‌ను తీసుకునేందుకు నెహ్రూ సంసిద్ధమయ్యారు. అది ఒక అనారోగ్యకరమైన సంప్రదాయాన్ని నెలకొల్పుతుందని మహాత్మా గాంధీ కుమారుడు భావించారు. స్వీయ ప్రాభవానికి కాకుండా జాతి హితానికి ప్రాధాన్యమిచ్చే ఆలోచన, నియమ నిష్ఠ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఏ కోశానా లేవు. ఆ మాటకొస్తే కాంగ్రెస్‌లో మాత్రమే కాదు, వర్తమాన భారత రాజకీయాలలోనే అవి పూర్తిగా లుప్తమయ్యాయి. ఇందిరాగాంధీ తన రాజకీయ వారసులుగా కుమారులు సంజయ్, రాజీవ్‌ను ప్రోత్సహించినందునే డిఎంకె, అకాలీదళ్ అధినేతలు తమ తనయులకూ అధికార ప్రాభవం కల్పించారు. సరే, ఈ తరం విషయానికి వస్తే, కాంగ్రెస్‌కు నాయకత్వం వహించగల యోగ్యత కుమారుడు రాహుల్ గాంధీకి మినహా మరెవ్వరికీ లేదని సోనియా గాంధీ విశ్వసిస్తున్నారు. దేశ రాజకీయాలలో వంశపారంపర్యత మరింతగా వర్ధిల్లేందుకు సోనియా వైఖరి దోహదం చేస్తోంది. మన దేశంలో చాలా వృత్తులలో కుటుంబాల ప్రాబల్యం వర్ధిల్లుతున్న మాట నిజమే. తండ్రి వృత్తిలోకి ప్రవేశించిన కుమారుడికి తొలుత కొన్ని సానుకూలతలు ఉంటాయనడంలో సందేహం లేదు. అయితే అంతిమంగా అతడు తన సొంతంగా ఏమి సాధించాడన్నదే లెక్కలోకి వస్తుంది. రోహన్ గవాస్కర్ తన తండ్రి సునీల్ గవాస్కర్ కారణంగానే క్రికెటర్ అయ్యాడు. తండ్రిలా విజేత కాలేక పోయాడు. రాజకీయాలలో వంశీయ క్రమమనేది చాలా హానికరమైనది. ఎందుకంటే అది ప్రజాస్వామిక సూత్రాన్ని ఉల్లంఘిస్తుంది. అసంఖ్యాక ప్రజలపై ప్రతికూల ప్రభావాన్ని నెరపుతుంది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే రాజకీయేతర రంగాలలో ఎంతో కొంత జవాబుదారీతనముంటుంది. ఒక న్యాయవాది తన తండ్రి కంటే తక్కువ సమర్థుడు అయితే అతని సేవలు కోరే కక్షిదారుల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. తండ్రిలా వృత్తి నిపుణుడు కాలేని వైద్యుడి వద్దకు వచ్చే రోగుల సంఖ్య పెద్దగా ఉండదు. రాజకీయాలలో ఇటువంటి జవాబుదారీతనం చాలా అరుదు. రాజకీయ పార్టీలు కుటుంబ ఆధిపత్య సంస్థలుగా మారిపోవడం మన ప్రజాస్వామ్య పతనాన్ని ప్రతిబింబిస్తున్నది. ఒక నాయకుడిపైనే పూర్తిగా ఆధారపడడం కూడా మన ప్రజాస్వామ్య దౌర్భాగ్యానికి హేతువు. భారతీయ జనతా పార్టీయే ఇందుకు మొదటి సాక్ష్యం. ఉదాహరణకు నరేంద్ర మోదీ ఉత్థానానికి పూర్వం బీజేపీలో వ్యక్తి పూజ, కనీసం ప్రస్తుతమున్న రీతిలో లేదు. నిజానికి ఆ పార్టీ అప్పట్లో 'వ్యక్తి పూజ'ను తీవ్రంగా వ్యతిరేకించేది. తమ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యమున్నదని, వ్యక్తి ఆరాధనకు తావు లేదని, సమష్టి నాయకత్వమే తమ విశిష్టత అని బీజేపీ సగర్వంగా చెప్పుకునేది. తమది పూర్తిగా భిన్నమైన పార్టీ అని పదే పదే ప్రకటించుకునేది. మోదీలా, వాజపేయి తన కేబినెట్‌పై పెత్తనం చేసేవారు కాదు. ఇప్పుడు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు బహిరంగంగా మోదీని విపరీతంగా కొనియాడుతున్నారు. వాజపేయి హయాంలో ఏ బీజేపీ ముఖ్యమంత్రీ అలా ప్రధానమంత్రి ముఖస్తుతికి పాల్పడేవాడు కాదు. మన పార్టీ వ్యవస్థ సంపూర్ణంగా భ్రష్టుపట్టిపోయింది. అనేక పార్టీలు కుటుంబ వ్యాపార సంస్థలుగా మారిపోగా మరి కొన్ని పార్టీలు మత నిష్ఠతో తమ అధినేతను నడయాడే దైవంగా ఆరాధించే గుడ్డి భక్త సమూహాలుగా పరిణమించాయి. మన రాజకీయాలలో ఇదొక నిరుత్సాహకరమైన ధోరణి. దీని పర్యవసానాలను నిశితంగా పరీక్షించవలసి ఉంది. ఆధునిక సమాజంలో రాజకీయ పార్టీ అనేది నిస్సందేహంగా ఒక కీలక సంస్థ. అది ఆరోగ్యవంతంగా పని చేయడంపైనే ప్రజాస్వామ్యం ప్రధానంగా ఆధారపడి ఉంది. మితిమీరిన వినయ విధేయతల, అణకువతో కూడిన వీరారాధన సంస్కృతిలో మునిగి తేలుతున్న పార్టీలు ఒక కుటుంబాన్ని నెత్తికెక్కించుకోవడం అనేది విస్తృత రాజకీయ సంస్కృతిపై ఎటువంటి ప్రభావాన్ని నెరపుతుంది? పార్టీ సహచరుల నుంచి ఎనలేని పొగడ్తలను మాత్రమే కోరుకుంటున్న నాయకుడు పత్రికా స్వాతంత్ర్యం సంపూర్ణంగా వర్ధిల్లేందుకు తోడ్పడుతాడా? పార్టీ సభ్యుల నుంచి ఎటువంటి మినహాయింపులు లేని విధేయతను ఆశించే నేత అధికారానికి వస్తే జరిగేదేమిటి? తన అసంబద్ధ నిర్ణయాలు, అనుచిత చర్యలకు సైతం బ్యూరాక్రసీ, పోలీస్, మీడియా, న్యాయవ్యవస్థ మద్దతును తప్పక డిమాండ్ చేస్తాడు.

# సెల్‌ఫోన్ చెరలో విద్యార్థులు!

మానవుడు మేధస్సును మథించి కొత్తకొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తున్నప్పటికీ అతడు కనిపెట్టిన యంత్రాలే భస్మాసురహస్తంలా మారి మనుషులకు సవాల్ విసరుతున్నాయి. సెల్‌ఫోన్ చెరలో నేడు విద్యార్థులు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవడం బాధ కల్గించే విషయం. చేతిలో పాఠ్యపుస్తకం ఉండాల్సిందిపోయి సెల్‌ఫోన్ చేరింది. జనాభాలో ఎనభై శాతం పైగా దీనిని వాడుతున్నారు. కరోనా సమయంలో విద్యార్థుల విలువైన సమయం వృధా కాకుండా ఉండేందుకు ఆన్‌లైన్ బోధనకు శ్రీకారం చుట్టారు. ప్రపంచవ్యాప్తంగా యువతపై దాని దుష్ప్రభావాలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవలే హైదరాబాద్‌లో నలుగురు మైనర్ విద్యార్థులు సెల్‌ఫోన్‌లో అశ్లీల వీడియోలు చూస్తూ వారు కూడా అలానే చేసి వీడియో తీసి 'ఫేస్ బుక్'లో అప్‌లోడ్ చేయాలని నిర్ణయించుకొని ఓ మైనర్ అమ్మాయిని ఎంచుకోవటం ఆ తరువాత జరిగిన పరిణామాలు మనందరికీ తెలిసిన విషయమే. తరగతి గదిలో గురువు చెప్పే అంశాలపై శ్రద్ధ పెట్టాల్సిన విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి నిత్యం సెల్‌ఫోన్‌పై దృష్టిపెట్టి విలువైన సమయం వృధా చేస్తున్నారనేది పరిశోధకుల అభిప్రాయం. సెల్‌ఫోన్ విద్యార్థులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. దీనివల్ల దృష్టి మందగించటం, ఆందోళన కలగటం, సెల్‌ఫోన్‌తో ఎక్కువ సమయం గడపటం కోసం ఒంటరితనాన్ని ఆశ్రయించటం, నిద్రాభంగం, అనైతిక కార్యకలాపాలు, తద్వారా ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంది. అంతేకాక 'నోమోఫోభియా' అనే మానసిక వ్యాధికి గురౌతారని వైద్యులు సూచించటం ఆలోచించాల్సిన విషయం. ఆ మధ్యకాలంలో మలేసియన్ ఆన్‌లైన్ జర్నల్ చేసిన అధ్యయనంలో విద్యార్థులు సుమారు మూడు నుంచి ఆరు గంటల విలువైన సమయాన్ని సెల్‌ఫోన్‌తో కాలక్షేపం చేస్తున్నారని తేలింది. ఇటీవల బెంగళూర్ లోని ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల స్కూల్ బ్యాగుల్ని పరిశీలిస్తే అందులో వివిధ రకాల మాదకద్రవ్యాలు, సిగరెట్లు, కండోమ్ ప్యాకెట్లు మొదలైనవి దొరకటం అందరినీ విస్మయానికి గురిచేసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వ యంత్రాంగం వెంటనే తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని నిర్ణయించిందంటే సమస్య తీవ్రత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. మనిషి జీవితంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించేది



'టీనేజ్'. ఈ దశలోనే విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం చేయాలి. పిల్లల్లో వస్తున్న శారీరక, మానసిక మార్పులను పసిగట్టాలి. అభ్యసన లోపాలు, అసహజమైన పద్ధతుల్లో వారి ప్రవర్తన ఉన్నట్లు గమనిస్తే వెంటనే సక్రమ మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. విద్య పరమావధి వ్యక్తిత్వ వికాసం. కాబట్టి విద్యార్థి క్రియాశీలక భవిష్యత్తుకు ఆటంకం కల్పించే వస్తువుల పట్ల (సెల్‌ఫోన్, ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు) జాగరూకత లేకపోతే విద్యావ్యవస్థ ప్రమాదంలో పడే ఆస్కారం ఉంది. అలాగే భవిష్యత్తులో వారు నేరాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కల్గించే అవకాశం లేకపోలేదు. అందుకే పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ లోపు విద్యార్థులకు తరగతి గదిలోకి సెల్‌ఫోన్ అనుమతించకుండా కఠిన ఆంక్షలు విధించాలి.

## ప్రజల ముఖాల్లో పండుగ సంతోషం లేకుండా చేసిన జగన్



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: జగన్ పాలనలో అన్నిధరలు ఆకాశాన్నంటడంతో ప్రజల ముఖాల్లో పండుగ సంతోషం లేకుండా పోయిందని జనసేన రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉండగా సంక్రాంతి కానుకలు ఇచ్చేవారని,ప్రజలు సంతోషంగా పిండి వంటలు చేసుకునే వారని గుర్తు చేశారు.జగన్ వచ్చాడు కానుకలు తీసేశాడని విమర్శించారు. జగన్ ఎప్పుడు దిగిపోతారా అని అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.మంత్రులు రోజా,అంబటి రాంబాబు డ్యాన్సులు చేయడానికే పనికి వస్తారని,వారి శాఖలపై అవగాహన లేదని అనుశ్రీ సత్యనారాయణ విమర్శించారు.

## సిఐ సతీష్ పర్యవేక్షణలో పోలీస్ స్టేషన్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నందిగామ జనవరి 15 ప్రజాపాలన ప్రతినిధి సంక్రాం తి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్లో సీఐ సతీష్ ఆధ్వర్యంలో సంక్రాం తి సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సంబరాల్లో భాగంగా మహిళా పోలీస్ సిబ్బందికిముగ్గుల పోటీని నిర్వహించారు భోగిమంటలు వేశారు భోగి మంటల వెలుగులు భోగభాగ్యాల భోగితో సంక్రాంతికి సీఐ సతీష్ స్వాగతం పలికారు సిఐ సతీష్ మహి ళా పోలీస్ సిబ్బందికి సంక్రాంతి రంగవల్లుల పోటీలు నిర్వహించారుఈ పోటీలో గెలుపొందిన వారికి పట్ట ణంలోని జిల్లా 16 వ అదనపు కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈశ్వర ప్రగడ రంగారావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్ర మం లో పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొ న్నారు

## సంక్రాంతి సంబరాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జనవరి 14 ప్రజాపాలన ప్రతినిధి పట్టణ శివారులో వైసీపీ నాయకులు చల్లా బ్రహ్మం తోటలో ఏర్పాటుచేసిన సంక్రాంతి సంబరాలను - సాంప్రదాయ పోటీలను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండి తోక అరుణ్ కుమార్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు, తదితరులు పాల్గొన్నారు .

## గుమ్మలదొడ్డి లో రాష్ట్రస్థాయి కూచిపూడి నాట్య పోటీలు



ప్రజా పాలన జనవరి 14 గోకవరం: మండల కేంద్రమైన గుమ్మలగడ్డిలో మకర సంక్రాంతి శుభ సందర్భంగా మనదైన సంక్రాంతిని మనదైన సాంప్రదాయ రీతిలో జరుపుకోవాలనే ఉద్దేశంతో సనాతన ధర్మ ప్రబోధనా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ తోట సాయిబాబు ఆధ్వర్యంలో స్వర్గీయ శ్రీమతి పట్నాల పద్మావతి గారి దివ్య ఆశీస్సులతో గుమ్మలదొడ్డి గ్రామం స్థానిక వల్మీక శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో రాష్ట్రస్థాయి కూచిపూడి నాట్య పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తిగా డాక్టర్ జి.వి నారాయణమూర్తి గారు వ్యవహరించారు. లక్ష్మీ సాయి జ్యూలర్స్ అధినేత శ్రీ పట్నాల నాగేంద్ర విజేతలకు సుమారు 30 వేల రూపాయలు విలువచేసే వెండి గిన్నెలు బహుకరించుటతో పాటుగా స్వర్గీయ నాగిశెట్టి పుల్లారావు జ్ఞాపకార్థం వారి భార్య బేబీ, చెన్నంశెట్టి మహేష్,కొణతాల నానాజీ,బత్తుల వెంకన్నబాబు, పిల్లంగోరు పాపారావు,బత్తుల రాంప్రసాద్ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి కూచిపూడి నాట్య బోధకురాలు శ్రీమతి ముళ్లపూడి విజయలక్ష్మి ప్రోత్సాహాన్ని అందించారు

# ఉత్సాహంగా ముగిసిన అజ్జరపు సంక్రాంతి సంబరాలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: మాజీ కార్పొరేటర్ వైసీపీ సీనియర్ నాయకులు అజ్జరపు వాసు ఆదరణలో ప్రతి ఏటా నిర్వహించే సంక్రాంతి సంబరాలు ఉత్సాహ పూరిత వాతావరణం లో పూర్తయ్యాయి. రెండు దశాబ్దాలుగా అజరపు వాసు ఆధ్వర్యంలో నగరంలోని క్వారీ ఏరియా ప్రాంతంలోని 10 వార్డులకు సంబంధించిన యువతీ, యువకులు, మహిళలను ప్రోత్సహించే లక్ష్యంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు గత వారం రోజులుగా జరిగిన క్రీడా పోటీల్లో విజేతలతో పాటు మొగ్గల పోటీల్లో విజేతలకు బహుమతుల బహుకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు చైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు నక్క శ్రీ నగేష్ మాజీ కార్పొరేటర్ గుత్తుల మురళీధర్, లైన్స్ ఫాస్ట్ గవర్నర్ బివిఎన్ రెడ్డి తదితరులు ఈ ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజ్జరపు వాసు నాయకత్వంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సంక్రాంతి సంబరాలను ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారని తెలిపారు. నేటి సమాజంలో యువత పెడదోవన పడుతుందని అటువంటి మార్గంలో కాకుండా సన్మార్గంలో పయనించే రీతిలో అజ్జరుపు వాసు క్రికెట్, వాలీబాల్, వంటి క్రీడలు నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అజ్జరుపు వాసు ఏ కార్యక్రమం తలపెట్టిన వినూత్న రీతిలో నిర్వహిస్తారని తెలిపారు. అలాగే సేవారంగంలో అజ్జరపు వాసు చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. క్రీడా సేవా రాజకీయ రంగాల్లో తనదైన శైలిలో ముందుకు అడుగులు వేస్తున్న అజరపు వాసు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గతంలో ఆయనకిచ్చిన హామీని అమలు చేసే విధంగా వైసీపీలోని పెద్దలు చర్యలు తీసుకోవాలని పలువురు సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ నటుడు ఆలీ ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్ఐసి ఉద్యోగ సంఘ నాయకులు ఎలిపే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో విజేతలకు బహుమతులతో పాటు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, మదర్ థెరిస్సా మిలియం యూత్ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా సంక్రాంతి సంబరాలు పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



పల్నాడు జిల్లా, నరసరావుపేట. జనవరి, 14.(ప్రజా పాలన ప్రతినిధి) పల్నాడు జిల్లాలో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, నరసరావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం నరసరావుపేట పట్టణంలోని బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన భోగి మంటలు, వేడుక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, సాంప్రదాయ బద్ధంగా పాల్గొన్నారు. అనంతరం నరసరావుపేట పట్టణంలోని డీ.ఎస్.ఏ స్టేడియంలో జరుగుతున్న వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమ నిర్వహణ





సమన్వయకర్త, డి ఆర్ డి ఏ పి డి బాలు నాయక్, పలువురు జిల్లా అధికారులు అతిథులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అక్కడ నుండి మేళ తాళాలు, హరిదాసులు, సన్నాయి మేళాలు, కనక తప్పట్లతో ప్రజలతో కలిసి ఊరేగింపుగా స్టేడియంలో కలయ తిరిగారు. డిఆర్డిఏ విభాగం, మెప్మా, బొమ్మల కొలువులు, వైద్య ఆరోగ్యశాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ తదితర శాఖలు స్టాళ్లను ప్రారంభించి తిలకించారు. జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించి, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేసిన చిన్నారులకు భోగి పండ్లు (రేగి పండ్లు) పోసే కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా గంగిరెద్దుల ఆటలు, మహిళల కోలాటం, బొమ్మల కొలువు, స్టాల్స్ ఎగ్జిబిషన్ సందర్శించి, ప్రజల్లో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో వంటలు పోటీలు, ముగ్గుల పోటీలు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ ఎగ్జిబిషన్ లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా శాఖల జిల్లా అధికారులు సాంప్రదాయ దుస్తులు వచ్చి, జిల్లా కలెక్టర్, నర్సాపేట నియోజకవర్గ శాసనసభ్యులకు స్వాగతం పలికి వారి కార్యకలాపాలను సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూపించు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజల తల్లి రావడం ఆనందంగా ఉందని, ఆనందోత్సాహాల మధ్య సంక్రాంతి పండగను జరుపుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు, జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, సంక్రాంతి సంబరాలు కార్యక్రమం నిర్వహణ సమన్వయకర్త బాలు నాయక్, ఉద్యాన శాఖ అధికారి బి.జే.బెన్నీ, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి మురళి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు, ఆయా శాఖల అధికారులు, మహిళలు, చిన్నారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి): ముఖ్య మంత్రి జగన్ అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక 18 వార్డ్ ఆరండల్ పేటలో నిర్వహించిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రతి దుకాణదారులకు వెళ్లి వైసీపీ ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ వైసీపీ మూడేళ్ల కాలంలో ప్రజలకు అన్నీ కష్టాలేనన్నారు. పెన్షన్ల విషయంలో జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ మూడున్నరేళ్లలో కేవలం రూ. 750 మాత్రమే పెంచి పెన్షనర్లకు ఎంతో చేసినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.వైసీపీ పాలనలో రాష్ట్రంలో గ్రామాలన్నీ అంధకారంలోకి వెళ్లిపోయాయన్నారు. మాద్యపాన నిషేధం అంటూ జగన్ ఎన్నికల్లో చేసిన హామీ ఎక్కడా అమలుకాలేదన్నారు. గ్రామాల్లో మద్యం,సారా ఏరులై పారుతుందన్నారు. లోకేష్ పాదయాత్రను కూడా అడ్డుకోవాలని జీవో నంబరు 1ని విడుదల చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందన్నారు. టీడీపీ శ్రేణులంతా చంద్రబాబు హయాంలో జరిగిన అభివృ దిని ఇంటింటికి వెళ్లి వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొర్నేపాటి సంజీవరావు,చేకూరి సురేష్ బాబు,చేకూరి కోటేశ్వరావు,పుదోట లియో పీటర్,గాడిపర్తి రామ లక్ష్మయ్య,దౌపాటి శ్రీను,గాడిపర్తి శ్రీనివాసరావు,కన్యధర రాజు,వసంత ఎలమంద,బండారుపల్లి విశ్వేశ్వరరావు, శివరామకృష్ణ, జాగర్లమూడి హనుమంతరావు, కడియం కోటి సుబ్బారావు,తాళ్లూరు సత్యం,వాసిరెడ్డి రవి,కొవ్వూరి బాబు,ఎంపీపీ రామారావు,గట్టుపల్లి సత్యనారాయణ,కొత్తూరు హనుమంతరావు,కొట్ట కిరణ్,మన్నన్ షరీఫ్,దాసరి ఉదయ్ శ్రీ,చెన్నయ్య,నాగవరపు ప్రసాద్,కళ్యాణం రాంబాబు,నరసింహ రావు,రాయప్ప,వీరయ్యబాషా,సలీం,బుల్లెట్ బాషా,ఖలీల్,కాకుమాను వెంకట్రావు,బంగారం,రమేష్,మల్లికార్జున రావు,పూదోట సునీల్,కొల్లిపాక చంద్రశేఖర్,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,పల్లెల నాగిరెడ్డి,చిరుమామిళ్ల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## వచ్చే ఎన్నికల్లో 160 సీట్లుతో టీడీపీ విజయం సాధిస్తుంది.. మాలేపాటి సుబ్బానాయుడు



కావలి,జనవరి 13 (ప్రజాపాలన) :వచ్చే ఎన్నికల్లో టీడీపీ 160 సీట్లు తో టీడీపీ విజయం సాధిస్తుందని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చీకటి జీవో నెంబర్ 1 కు హైకోర్టు లో ఎదురు దెబ్బ తగిలింది హేళన చేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి శుక్రవారం సాయంత్రం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం బయట భోగి పండుగను నిర్వహించామని తెలిపారు. వైసీపీ పార్టీ ప్రభుత్వం ఇటీవల మొండి వైఖరితో అమలుపరిచిన చీకటి జీవో నెం. 1 కాపీలను భోగిమంటల్లో కాల్చి బూడిద చేశామని తెలిపారు. సైకో పోవాలి. సైకిల్ రావాలి... అనే నినాదాలతో జగన్ రెడ్డి పాలన సైకో పాలనగా ఉందని, దుయ్యబట్టారు. రాష్ట్ర లోప్రతి చోట నలుగురు కలిసి తిరిగే స్వేచ్ఛ లేకుండానే పోయిందని ఎద్దవచేశారు. ఇటువంటి జీవోలను అమలు పరచడం లో వైసీపీ కె చెందింది అని తెలిపారు. మొన్నటి రోజున చలో కావలికి దళితులు పిలుపునిస్తే కావలి పట్టణంలో ఎన్నడూ చూడని విధంగా వేలాదిగా పోలీసులను దింపే అవసరం ఉందా అని ప్రశ్నించారు. దళితులపై మారణ హెూమాన్ని సృష్టిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ కిషోర్,ఏగురి చంద్రశేఖర్,జ్యోతి బాబురావు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల ప్రజానికానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన 14: తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు నెలవు సంక్రాంతి పండుగ అని ప్రజలందరు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుకొంటున్నాను అని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన బోగీ, మకర సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని కోరుకొంటున్నట్టు నరేంద్ర వర్మ అందరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిస్వార్థ నాయకుడికి గాదె వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు



బాపట్ల జిల్లా ప్రజాపాలన జనవరి 14: తన ధైర్యాన్ని పెట్టుబడిగా చేసుకుని, తన దృఢ సంకల్పాన్ని ఆయుధంగా మార్చుకొని ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎంతో మంది నిస్వార్థ జనసైనికులకు ఆదర్శంగా నిలబడి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కీ ఈరోజు గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో గాదె వెంకటేశ్వర రావు ని కలిసి బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారీ, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు, కారుమూరి ఆంజనేష్ ,మరియు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇచ్చేవరకు దీర్ఘకాలిక పోరాటం

## సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్...




పల్నాడు జిల్లా నరసరావుపేట , జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి): రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఇస్తున్న జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు 1,80,000 రు.లు గృహ నిర్మాణానికి చాలవని అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు పల్నాడు జిల్లా సిపిఐ కార్యాలయంలో సిపిఐ పోరు బాట గోడ ప్రతులను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలందరికీ 30 లక్షలు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని మొదటి విడత 15 లక్షల ఇళ్లు రెండో విడత 15 లక్షల గృహాలను ప్రభుత్వమే ఉచితంగా నిర్మించి ఇస్తామని ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ఈరోజు జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఒక సెంటు స్థలములోనే 1,80,000 మాత్రమే ఇచ్చి పూర్తి గృహాల నిర్మాణం చేసుకోవాలని లేని ఎడల మీ పేర్లు తొలగిస్తామని లబ్ధిదారులను రాష్ట్ర ప్రభుత్వం బెదిరిస్తుందని ఇది తప్పుడు విధానమని ప్రజలకు వాగ్దానం ఇచ్చిన మేరకు గృహాలను ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని లేదా ఒక్కొక్క లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని మారుతి వరప్రసాద్ అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న టిడ్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని, పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి ఉచితంగా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చే వరకు జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు పంపిణీ చేసేవరకు సిపిఐ దీర్ఘకాలిక పోరాటాన్ని తీసుకుందని జనవరి 30వ తేదీ వరకు లబ్ధిదారులను కలిసి అర్జీలు స్వీకరించటం, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం, కరపత్రాలు పంపిణీ చేయడం ఫిబ్రవరి 6వ తేదీన కలెక్టరేట్ల వద్ద ధర్నాలు నిర్వహించడం, ఫిబ్రవరి 22న చలో విజయవాడ నిర్వహించి తీరుతామని ఈ పోరాటానికి వేలాదిగా ప్రజలను లబ్ధిదారులను సమీకరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ పోరాటానికి ప్రజలందరూ సహకరించి మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా సిపిఐ తీసుకున్న దీర్ఘకాలిక పోరాటానికి ప్రజలందరూ మద్దతు తెలిపి పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ప్రజానాట్యమండలి నాయకులు షేక్ చిన్న జాను సైదా, సుబ్బారావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ బాగుండాలి

### ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్



చీరాల, జనవరి 14, ప్రజాపాలన : మన చుట్టూ ఉన్న సమాజం లో, అన్నీ వర్గాలూ బాగున్నపుడే, నిజమైన పండగ అని సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు. శనివారం నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో, పేరాల చిన్నరథం సెంటర్‌లో, నేతాజీ విగ్రహం వద్ద నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నపుడే, నిజమైన పండుగ అన్నారు. తొలుత నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 100 మంది భిక్షాటన చేసుకునేవారు ,రిక్షా కార్మికుల కి అల్పాహారం పంపిణీ చేశారు.ప్రతీ నెలా రెండో శనివారం ఈ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈనెల 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు చుండూరి కృష్ణమూర్తి, పవని భాను చంద్రమూర్తి, అబ్బు రమేష్, న్యాయవాది కనపర్తి రామారావు, అన్నంరాజు సుబ్బారావు, గంగవరపు ఆంజనేయవరప్రసాద్, మహానంది, నరేష్ , మంకెన మణిబాబు, కటికల రవికుమార్ ,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

### వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, జనవరి 14, ప్రజాపాలన : ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని, ప్రకృతి వ్యవసాయం ద్వారా, పండించి న ఎల్ బి జి 932 అనే కొత్త రకం మినుము పైరు, అధిక దిగుబడి ఇవ్వడం, దీనికి నిదర్శనమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం కావూరి వారిపాలెం పంచాయతీ పరిధిలో, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన, ఎల్ బి జి 932 మినుము పైరును, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్ర యోగాత్మకంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఇచ్చిన విత్తనాలతో వేసిన ఈ పంట, తెగుళ్ల ను ఏ విధంగా తట్టుకుందో పరిశీలించారు. అలాగే ఇసుక నేలలో అనుకూలంగా ఉందో, లేదో కూడా పరిశీలించి, ఆశా జనకంగా ఉండటం పట్ల, అధికారులు రైతులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి తో పాటు, ఏవో సుమతి, ఆర్.బి.కె అధికారిణి ఏమేలియా, ప్రకృతి వ్యవసాయ వాలంటీర్ కవిత, రైతు వెంకట రమణారావు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## భోగి మంటలలో జి ఓ నంబర్ 1 కాపీలు దగ్ధం చేస్తున్న టీడీపి నాయకులు



పర్చూరు, జనవరి 14, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగన్ ప్రభుత్వం కక్ష పూరితంగా జారీ చేసిన జీ.ఓ. నెంబర్-1 కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీమండల అధ్యక్షుడు షైక్ షంషుద్దిన్ మాట్లాడుతూ, ఈ సంక్రాంతి ప్రజల కష్టాలు తొలగిపోవాలని సుఖసంతోషాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలి అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని వదలాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, కోడూరి బ్రహ్మం,శోభన్, కూరపాటి జగన్, ఖజావలి, బుడే, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి - సైకిల్ రావాలి

### జీవో నెం.1 ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేసిన జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి : కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 14: సైకో పోవాలి సైకిల్ రావాలని నినాదంతో స్థానిక రావులమ్మ తల్లి ఆలయం వద్ద భోగి పండుగ పురస్కరించుకుని జీవో నెం.1 ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలన్నా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న సైకో పోవాలి సైకిల్ రావాలి అని బ్రిటీష్ కాలం నాటి పనికిమాలిన జీవో తీసుకొచ్చి ఈరోజు ప్రతిపక్షాలను ఇబ్బందులు గురి చేస్తున్నారని పనికిమాలిన వస్తువులు భోగిమంటల్లో వేసి ఏ విధంగా అయితే ఆహుతి చేస్తామో అదే విధంగా ఈ పనికిమాలిన జీవోను కూడా భోగి మంటలు వేసి ఆహుతి చేస్తున్నామన్నారు. నియోజవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణి బాబు, పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, జీను రాంబాబు, పీలా మహేష్ కురుమళ్ళ నాగేశ్వరరావు, వైభోగుల కొండబాబు యాదవ్, నే దూరి గణేష్, కోండ్రోతు శ్రీను, సాంబత్తుల చంద్రశేఖర్, బండారు నాని, కురుమళ్ళ శ్రీను, మానేపల్లి సాయి, వెలిశెట్టి బుజ్జి, సంగిరెడ్డి రమేష్, దేగల సత్తిబాబు, పుర్రె వీరబాబు, కేశవరపు శేఖర్ నాయుడు, నలమాటి ఆనంద్, కోడూరి రమేష్ ,మారిశెట్టి గంగ, గణపతి నాగేశ్వరరావు, కింగం బుజ్జి, చెలికాని హరి గోపాల్, పాలచర్ల సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, నాగిరెడ్డి అనిల్, గెద్దాడ సత్యవేణి, కలిదిండి సుజాత, మద్దాల శ్రీను, గెద్దమూరి బాబ్జి కుప్ప శ్రీను, కోరాడ సూరి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యద్భుతమైన గాత్ర గానం తో, పరవశింపజేసిన కేరళ కళాకారిణి మృదుల అశ్విన్



చీరాల, జనవరి 14, ప్రజాపాలన : చైతన్య భారతి సాంస్కృతిక సమితి ఆధ్వర్యం లో జరుగుతున్న, త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవా లలో భాగంగా, మూడవ రోజున, అత్యద్భుతమైన గాత్ర గానంతో, మృదుల అశ్విన్ ఆలపించిన కర్ణాటక శాస్త్రీయ గాత్ర సంగీత కచేరి ఆహూతులను అలరించింది. రామనాథ శ్రీనివాస అయ్యర్, గాంచి కారం- "నెరనమ్మితి" కన్నడ రాగంలో, అటతాళ వర్ణంతో ప్రారంభించారు. తరువాత మాయామాళవగౌళ రాగంలో, త్యాగరాజ స్వామి కీర్తన "రక్షింపవే" అంటూ, మధురంగా గానం చేశారు. నిరవధి సుఖగా" త్యాగరాజ స్వామి వారికీర్తన " రవిచంద్రన" రాగంలోను, తరువాత "గౌళ "రోగం త్యాగరాజ పంచరత్న కీర్తన, ధేనుక రాగంలో " తెలియలేదు రామ" అను త్యాగరాజ కీర్తన అత్యద్భుతంగా గానం చేసి కచేరి కి హాజరైన సంగీతాభి మానులను పరవశింపజేశారు. శ్రీరామ నామమే కీర్తన, పురందరదాసు "చంద్రచూడ " కీర్తన ఆహూతులను అలరించింది. తరువాత తిల్లానా పాడి, కేదారగౌళ రాగంలో మంగళంతో ముగించారు.వీరి గాత్ర కచేరికి వయొలిన్ పై కొమాండూరి అనంత శౌరి రాజన్ (హైదారా బాద్), మృదంగంపై డాక్టర్. కందుల అనిల్ కుమార్ (విజయవాడ), ఘటంపై సరస్వతుల హనుమంతరావు (తాడేపల్లిగూడెం) లు, అద్భుతంగా వాయిద్య సహకారం అందించి, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆయా కార్యక్రమాలను సమితి అధ్యక్షులు డాక్టర్. పోలవరపు వేంకటేశ్వరప్రసాద్, కార్యదర్శి భాగి నారాయణ శాస్త్రి పర్యవేక్షించారు.

## తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరు, జనవరి 14, ప్రజాపాలన : తెలుగు ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు సిరుల పండుగ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ భోగి మంటలు, రంగ వల్లులు, హరి దాసుల కీర్తనలు, గంగి రెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, ధాన్యపు సిరులు గ్రామ సీమలకు సంక్రాంతి శోభను తీసుకువచ్చాయన్నారు. రైతన్నల ఇంట, సిరి సంపదలు వెల్లివిరియాలన్నారు. సంక్రాంతి పర్వదినం మన సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అన్నారు. పం డుగ శుభవేళ తెలుగు లోగిళ్ళలో ఆనంద సిరులు వెల్లివిరియాలన్నారు. భోగి,మకర సంక్రాంతి, కనుమ పర్వ దినాలను, ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సంబరాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో, పురోగతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రం పునర్నిర్మాణానికి, రాష్ట్ర భవిష్యత్తుకు సంక్రాంతి నాంది కావాలన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

### డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి): సంసృతి, సాంప్రదాయాలకు ప్రతీక తెలుగు నేల,పండుగకు అసలైన వేధిక పల్లెటూరు.తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ పల్లెటూరి పవర్ ఏంటో చూపుతూ సంక్రాంతి పండుగను జరుపుకుందాం.ఇంటి ముందు అందమైన రంగవల్లులు,ఊరంతా బంధువుల ఆత్మీయ పలకరింపులు, అరుగుల మీద చిన్న నాటి స్నేహితుల ముచ్చట్లు, వీధుల్లో గంగిరెద్దుల విన్యాసాలు మీకు,మీ కుటుంబ సభ్యులకు సంతోషాలను పంచాలని కోరుకుంటూ..నరసరావుపేట నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు.

## స్టూడెంట్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించిన లీడ్



గుంటూరుప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లోని ప్రజ్ఞ ఇన్నోవేటివ్ స్కూల్‌కు చెందిన నవ్య పీజె హిమవర్షను లీడ్ చాంఫియన్‌షిప్ 2022 కోడింగ్ చాంప్స్ సీనియర్ విభాగంలో విజేతగా ఎన్నుకున్నారు. స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్, తమ లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతలను వెల్లడించింది. లీడ్ పవర్డ్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన, జాతీయ స్థాయి వేదిక ఇది. లీడ్ చాంఫియన్‌షిప్ 2022 ను భారతదేశ వ్యాప్తంగా 3000కు లీడ్ భాగస్వామ్య స్కూల్స్‌లోని 1.2 మిలియన్‌ల 9వ తరగతి లోపు ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. లీడ్ చాంఫియన్‌షిప్ 2022 విజేతల వివరాలు తమ వెబ్ సైట్ లో వివరాలను ఉంచింది.

## స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు అంకితభావంతో కృషి చేస్తా

### కాపునాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్ ఆమంచి స్వాములు



చీరాల, జనవరి 14, ప్రజాపాలన : పేద, బడుగు, బల హీన వర్గాల ఆశాజ్యోతి గా, జీవించినంత కాలం, పేదల అభ్యున్నతికై, అహర్నిశలు శ్రమించి, కాపు సామాజిక వర్గ సంక్షేమానికి, విశేష కృషి చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా, ఆశయాల సాధనకు అంకితభావంతో కృషి చేస్తానని, కాపునాడు ఉమ్మడి ప్రకాశం జిల్లా కన్వీనర్, కాపు సంఘ ప్రముఖ నేత ఆమంచి శ్రీనివాసరావు(ఆమంచి స్వాములు)స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అన్నం పల్లె గ్రామ చౌరస్తా వద్ద, అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా జరిగిన, కాపు సంఘ ప్రముఖ నేత స్వర్గీయ వంగవీ టి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో, ముఖ్య అతిధిగా ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు, కాపు నాడు కన్వీనర్ ఆమంచి శ్రీనివాసరావు (ఆమంచి.స్వాములు)పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమంచి స్వాములు మాట్లాడుతూ, పేదల సంక్షేమానికి, కాపుల అభ్యున్నతికి, రంగా చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు, ఆలోచనల కను గుణంగా, అడుగులు వేస్తా మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాపులందరిని సమైక్యపరిచి, ఐక్యతను చాటి చెబుతామని ప్రకటించారు. రంగా చేసిన సేవలను గుర్తు చేశారు.కార్యక్రమంలో కాపు సంఘ జేఏసీ ప్రముఖులు దాసరి రాము, గిద్దలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మార్కాపురం జనసేన ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్, ఆర్ డి రామకృష్ణ, రంగా అభిమానులు గ్రామ పెద్దలు, కాపు యువత, కాపు సంఘ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో భోగి సంబరాలు..



మచిలీపట్నం : జనవరి 14 : ప్రజాపాలన : మచిలీపట్న లో భోగి పండుగ సందర్భంగా ప్రజలు అందరూ ఉదయాన్నే లేచి వాళ్ళ వాళ్ళ ఇల్లు ముందు భోగి మంటలు వేసరుకున్నరు. దానిలో భాగంగా మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య ( నాని) కుటుంబ సమేతంగా భోగి మంటలు వేశారు. అనంతరం తెలుగు ప్రజలందరికీ ఈ భోగి పండుగ నుండి శుభం కలగాలి అని, అందరి ఇళ్ళలో ఆనందాలు వెల్లివిరియలి అని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాక్షస పాలన అంతమొందాలి: జి ఓ నంబర్ 1 ని భోగి మంట లో వేసిన టీడీపీ నేతలు



మచిలీపట్నం టౌన్ : జనవరి 14 : ప్రజాపాలన :మచిలీపట్నం లో తెలుగు దేశం పార్టీ మాజీ ఎంపీ , ఎమ్మెల్యే లు, రాష్ట్రానికి పట్టిన రాక్షస తో ప్రజలు అందరూ బాధలు పడుతున్నారు అని. వైసీపీ ప్రభుత్వం లో జరుగుతున్న అన్యాయాలు లో , అరాచక పాలనలో భాగం గా తీసుకుని వచ్చిన జి ఓ నంబర్ 1 జి ఓ ను భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు.

## హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వం

**ఖాళీ జాబు క్యాలెండరు భోగి మంటలు వేసి తగలబెట్టారు**



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: బృందావన్ గార్డెన్స్.. గుంటూరు. ప్రతి ఏటా జనవరిలో జాబు క్యాలెండరు అని ఉద్యోగాల విప్లవమని మాయమాటలతో అధికారం రాగానే నయవంచన చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఖాళీ జాబు క్యాలెండర్లతో నిరుద్యోగ యువత విద్యార్థి లోకానికి ఎం సమాధానం చెబుతారని ప్రజాస్వామ్య హక్కులను హరించే జి ఓ నంబరు ఒకటి ,కార్యకర్తలపైన పెట్టిన అక్రమ కేసులు ఖాళీ జాబు క్యాలెండర్లు చెత్త బుట్టలో వేసే పనికిరాని అంశాలని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. బోగీ పండుగ సందర్భంగా సైకో పోవాలి సైకిల్ రావాలంటూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ప్రతియేటా జాబు క్యాలెండరు మెగా డిఎస్సిలు ఇస్తామని హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేయటాన్ని నిరసిస్తూ ఖాళీ జాబు క్యాలెండరు – 2022, 2023 ను ,ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నల్లం చట్టం జి.ఓ నంబరు :1 ప్రతులను సి ఐ డి పెట్టిన అక్రమ కేసుల %ఖీ×=% కాపీలను బృందావన్ గార్డెన్స్ లోని అన్నమయ్య పార్కు వద్ద బోగీ మంటల్లో వేసి దహనం చేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం ఉద్యోగాల విప్లవం తీసుకొస్తామని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం జనవరి 1 వ తేదీన జాబు క్యాలెండరు విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా 2021 లో ఒక జాబులు లేని ఫేక్ జాబు క్యాలెండరు వదిలి గడిచిన 2022 మరియు ప్రస్తుత 2023 జనవరి నెల దాటినా జాబుక్యాలెండరు ఊసే ఎత్తకుండా ఉండటాన్ని ఖండిస్తూ ఖాళీ జాబు క్యాలెండరును ఇటీవల సిఐడి మరియు పోలీసులు పెట్టిన అక్రమ కేసుల ఎఫ్ ఐ ఆర్ కాపీలను ఎందుకు పనికిరానివిగా భావించి బోగీ మంటల్లో దహనం చేస్తున్నామని ఇప్పటికి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జగన్ రెడ్డి మాయమాటలు నమ్మి తీవ్రంగా నష్టపోయిన బడుగు బలహీన మైనారిటీ అణగారిన వర్గాలకుభరోసానిచ్చేనందుకు యువనేత నారాలోకేష్. చేపట్టబోతున్న యువగళం పాదయాత్రకు భయపడి తాడేపల్లి కూసాలు కదిలాయని అందుకే ప్రతిపక్ష పార్టీల సభలు సమావేశాలు అణిచివేసేందుకు జి ఓ నంబరు :1 పేరుతో నల్ల చట్టం తీసుకొచ్చారని ప్రజాక్షేత్రంలో ఎదురుకివాలి కానీ భయపడుతూ అధికార దర్పంతో ఇలాంటి చట్టాలు చేయటం వల్ల తీవ్ర ప్రజాగ్రహానికి గురికాక తప్పదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోగి మంటలలో చీకటి జీవోలు



కొండపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: భోగి రోజు న ఉదయం (తెల్లవారుజామున) రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం స్టేషన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ కొండపల్లి పురపాలక ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ ను, అలాగే మన పార్టీ నాయకుల పైన, కార్యకర్తల పైన అక్రమ కేసుల పెట్టిన విధి విధానాలకు నిరసనగా కేసులకు సంబంధించిన కాపీ పత్రాలను భోగిమంటల లో దగ్ధం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొండపల్లి పురపాలక పార్టీ నాయకులు, కౌన్సిలర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 23న డిప్లమో ఇన్ పార్మసీ సీట్ల కేటాయింపు : చదలవాడ నాగరాణి

**18 నుండి 24 వరకు వారం వ్యవధిలో పూర్తి కానున్న ప్రవేశాల ప్రక్రియ**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు, ఫార్మసీ సంస్థలలో డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సుల ప్రవేశాల షెడ్యూలును సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి విడుదల చేసారు. షెడ్యూల్ ను అనుసరించి ఈ నెల 18, 19 తేదీలలో ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజును చెల్లించవలసి ఉండగా, సర్టిఫికేట్ వెరిఫికేషన్ 19, 20 తేదీలలో ఉంటుంది. కళాశాలల ఎంపికను 19 నుండి 21వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని, 23వ తేదీన సీట్ల కేటాయింపు జరగనుండగా, 24వ తేదీ నుండి విద్యార్ధులు తరగతులకు హాజరు కావలసి ఉంటుందని చదలవాడ వివరించారు. విద్యార్ధులకు పూర్తి సమాచారం అందుబాటులో ఉండేలా సర్టిఫికేట్ వెరిఫికేషన్, ఆప్షన్ల ఎంపికకు సంబంధించిన వివరణాత్మక నోటిఫికేషన్, షెడ్యూల్, పొందుపరచవలసిన పత్రాల వివరాలను https://apdpharm.nic.in వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం అవసరమైన సర్టిఫికెట్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా మండలి జారీ చేసిన డిఫార్మశీ-2022 ర్యాంక్ కార్డ్, ఇంటర్మీడియట్ మార్కు లిస్టు, ఎస్ ఎస్ సి లేదా దానికి సమానమైన మార్కుల మెమో, ఆరు నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికేట్లు, ఫీజు రీ ఎంబర్స్ నిమిత్తం అర్హత కలిగిన వారు తెలుపు రేషన్ కార్డు, 2019 జనవరి ఒకటి తరువాత జారీ చేయబడిన అదాయ ధృవీకరణ పత్రం, రిజర్వేషన్ కు అర్హత కలిగిన వారు కుల ధృవీకరణ పత్రం సిద్దంగా ఉంచుకోవాలని నాగరాణి స్పష్టం చేసారు. దివ్యాంగులు, సాయిధ దళాల సిబ్బంది, క్రీడా కోటాకు అర్హులు, మైనారిటీలు వారి అవసరాలకు అనుగుణంగా ధృవీకరణ పత్రాలు సిద్దంగా ఉంచుకోవాలని స్పష్టం చేసారు. అవసరమైన బదిలీ ధృవీకరణ, వర్తిస్తే ఇడబ్ల్యుఎస్ ధృవీకరణ ఉండాలన్నారు. దివ్యాంగ, ఎన్ సిసి, క్రీడా కోటాకు అర్హులైన ప్రత్యేక కేటగిరీల వారు సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం 19వ తేదీన విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు, ఇతర అభ్యర్థులు 19, 20 తేదీలలో విజయవాడతో సహా విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్, కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ లలోని హెల్ప్ లైన్ సెంటర్‌లలో ఉదయం 9గంటలకు సిద్దంగా ఉండాలన్నారు. 1వ ర్యాంకు నుండి చివరి ర్యాంక్ వరకు అందరికీ ఇదే వర్తిస్తుందని సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి వివరించారు.

## సంక్షేమ వారధులతో సంక్రాంతి సంబరాలు



బుచ్చి టౌన్ :ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చి నగరపంచాయితీ పరిధిలోని పదమూడో వార్డులో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆయన సతిమణి కౌన్సిలర్ పుట్టా కాంతమ్మ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయ సిబ్బంది వలింటర్లను బట్టలు పెట్టి స్వీట్లు పంచిపెట్టి వారిని సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు , జొన్నవాడ కామాక్షమ్మ అమ్మవారి భక్తులకు పాలకమండలి సభ్యులకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలను శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆశయాలను ప్రజలకు చేరువ చేసే సచివాలయ సిబ్బంది వలింటర్లను తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయలు వెల్లువిరిసే సంక్రాంతి పండుగ రోజున సత్కరించడం సంతోషాన్ని కలిగించింది అని తెలియజేశారు. తదుపరి పుట్టా లక్ష్మీ కాంతమ్మ మాట్లాడుతూ ముందుగా శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కి పదమూడో వార్డు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. వైసీపి ప్రభుత్వానికి వలింటర్లే రక్ష అని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ ఫలం ప్రజలు చేరువ చేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న సచివాలయ సిబ్బంది వలింటర్లను సన్మానించి సత్కరించడం సంతోషాన్ని కలిగించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వలింటర్లతో పాటు ఆయన కుమారుడు పుట్టా ప్రదీప్ ఆయన సతిమణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## డి.ఎల్.ఎన్.ఆర్.పాఠశాలలో పూర్వ విద్యార్ధుల (1998-1999) ఆత్మీయ అపూర్వ సమ్మేళనం



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చి రెడ్డి పాలెం డి.ఎల్.ఎన్.ఆర్.పాఠశాలలో 1998-1999 పదోతరగతి చదివిన పూర్వ విద్యార్ధులు ఆత్మీయ అపూర్వ సమ్మేళనం శనివారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. 24 సంవత్సరాల తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం చెప్పుకోలేని మధుర అనుభవం కలిగించిందని పూర్వ విద్యార్ధి ప్రస్తుత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు గురవయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా ఒకరికొకరు పలుక రించుకున్నారు. తదుపరి భౌతికంగా దూరమైనా ఉపాధ్యాయుల గురించి నివాళులు అర్పించి మోనప్రదర్శన చేపట్టారు అనంతరం కొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌర వా న్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్దులు మాట్లాడుతూ గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థీ వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ ఆనంద జీవితాన్ని గడుపుతు న్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వెంకటేశ్వర్లు, మాణిక్యమ్మ,జయబాల ,తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రకీలాద్రి పై ప్రారంభమైన భోగి మరియు సంక్రాంతి సంబరాలు..



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ ఇంద్రకీలాద్రి పై ప్రారంభమైన సంక్రాంతి సంబరాలుశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి: భోగి సందర్బంగా ఉదయం ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి వంత్రోచ్చారణాల నడుమసాంప్రదాయబద్ధముగా గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, మేళములతో వైభవముగా భోగి మంటలు కార్యక్రమం ప్రారంభం..కార్యక్రమంలో పాల్గొని భోగి మంటలు వెలిగించి, ప్రదక్షిణలు చేసిన ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ వైదిక కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు సిబ్బంది మరియు భక్తులు..సంక్రాంత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపి, శ్రీ అమ్మవారి స్వామివారి కృపాకటాక్షములు అందరికీ ఉండాలని కోరుకున్నట్లు తెలిపిన ఆలయ. %జూ%. సంక్రాంతి సందర్భంగా మహామండపం 07వ అంతస్తు పెద్ద రాజగోపురం ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు.. ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి బొమ్మ కొలువు ప్రారంభించిన కార్యనిర్వాహనాధికారి..సంక్రాంతి సందర్బంగా బొమ్మల కొలువు మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించిన కార్యనిర్వాహణాధికారి వారు..ఆకట్టుకున్న గంగిరెద్దుల విన్యాసములు, హరిదాసు కీర్తనలు, బొమ్మల కొలువు,ముగ్గులు..కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి. ఆలయ సహాయకార్యనిర్వాహణాధికారి వార్లు పి. సుధారాణి , పి. చంద్రశేఖర్ , ఎన్. రమేష్ , పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది.. పెద్దరాజగోపురం ఎదురుగా ఉన్న ప్రదేశం నందు సాయంత్రం 05 గం. లకు చిన్న పిల్లలకు భోగిపళ్ళు ..

## ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**మాజీ శాసనసభ్యులు జ్యేష్ఠ రమేష్ బాబు**



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: భోగ, భాగ్యాలనిచ్చే భోగి, సకల సిరి, సంపదలనిచ్చే సంక్రాంతి, కమ్మనైన పిండి వంటలతో కనువిందు చేసే కనుమ పండుగ మీ అందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి పర్వదినం. సంక్రాంతి పండుగ సంబరాలతో తెలుగులోగిళు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలి..! రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా,,,!!తెలుగు వారి అతి ముఖ్యమైన పండుగలలో మకర సంక్రాంతి ఒకటి. సంక్రాంతి పండుగ వచ్చిందంటే పట్టణాలు సైతం పల్లెటూళ్లకు క్యూ కడతాయ్. దీంతో పల్లెలు కొత్త సందడిని సంతరించుకుంటాయ్. ఎక్కడెక్కడో ఉన్న వాళ్ళు మళ్ళీ తమ స్వంత ప్రాంతాలకు చేరుకుంటారు. ఇంటికి చేరిన ధాన్యపు సిరులు, ఇంటి ముందు రంగవల్లులు, వాటి మధ్యలో గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, ఇంటి ముంగిట నిలిచిన బసవన్నలు, పిండి వంటలు, గాలి పటాలు, చిన్న పిల్లల కేరింతలు, కొత్త అల్లుళ్ళ కొంటెతనాలు, పందేల రాయుళ్ళ ఆర్భాటాలతో సంక్రాంతి శోభ వెల్లివిరుస్తుంది. భోగి – సంక్రాంతి – కనుమ మూడు పర్వ దినాలు అందించే జ్ఞాపకాలు అనుభూతులు సంవత్సరానికి సరిపడా మిగులుతాయనటంలో సందేహం లేదు. ప్రజలంతా సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... తెలుగు ప్రజలందరికీ మరోసారి మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.

## ప్రజాస్వామ్యం గొంతు నొక్కాలని రాష్ట్ర ప్రభుత్వం మూర్ఖత్వంగా చీకట్లో జీవోలు....




ఎన్టీఆర్ జిల్లా (గొల్లపూడి) ప్రజాపాలన ప్రతినిధి: మనందరి తెలుగు వారి అతి పెద్ద పండుగ సంక్రాంతి సిరి సంపదలు ఇంటికి వచ్చే కాలం ఇది.. ఆనందంగా రైతులు పంట పండించి ఇళ్ళకు చేర్చుకునే సమయం ఇది ఈ సంక్రాంతి అందరికీ శుభం జరగాలని ఈ భోగిమంటలలో చెడు అంతా పోవాలని అందరం పాల్గొన్నాం గొల్లపూడి లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద భోగిమంటల కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో మనందరం భాగస్వామలం అయ్యాం ఈ భోగిమంటల్లోనే చీకటి జీవోలను తగలబెట్టాం1861 బ్రిటిష్ వాళ్లు తీసుకొచ్చిన పోలీసు యాక్ట్ సెక్షన్ 30 తీసుకువచ్చి ప్రజాస్వామ్యం గొంతు నొక్కాలని రాష్ట్ర ప్రభుత్వం మూర్ఖత్వంగా జీవో నెంబర్ ఒకటి జనవరి 2వ తేదీన ఇచ్చారు బ్రిటిష్ వాళ్లు కూడా స్వాతంత్ర ఉద్యమంలో ఆ యాక్ట్ ను అమలు చేయడానికి భయపడ్డారు.. అటువంటి జీవోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందితెలుగు వారందరూ ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని తెలుగుదేశం పార్టీ, నారా చంద్రబాబు నాయుడు తరపున, గ్రామ తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున అందరికీ శుభాకాంక్షలు

# సినిమాస్కోప్

## తరుణ్ భాస్కర్.. ఓ పనైపోయింది!




పెళ్లి చూపులు ఈ నగరానికి ఏమైంది చిత్రాలతో ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న డైరెక్టర్ తరుణ్ భాస్కర్.. తన మరో సినిమా గురించి ఓ పోస్ట్ చేశారు. కీడా కోలా సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తయిందంటూ ఇన్ స్టా గ్రామ్ వేదికగా తెలిపారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన హీరో హీరోయిన్లు నటీనటులు ఇతర సాంకేతిక నిపుణుల గురించి ఆయన ఇప్పటి వరకూ ప్రకటించకపోవడం గమనార్హం. భరత్ కుమార్ శ్రీపాద్ నందిరాజ్ ఉపేంద్ర వర్మ శ్రీనివాస్ కౌశిక్ సాయి కృష్ణ గద్వాల్ విజయ్ కుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా.. విజి సైన్మా పతాకంపై ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సరికొత్త క్రైమ్ కామెడీ కాన్సెప్ట్ తో తీసుకొస్తున్న ఈ కీడా కోలా సినిమాను పాన్ ఇండియా స్థాయిలో అత్యధిక థియేటర్లలో విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. గతేడాది ఆగష్టులో ప్రారంభం అయిన ఈ సినిమా.. రామానాయుడు స్టూడియోస్ లో గ్రాండ్ గా లాంచ్ అయింది. ఈ కార్యక్రమానికి నిర్మాత సురేష్ బాబు హీరోలు సిద్ధార్థ్ తేజా సజ్జా నందు రాజా గౌతమ్ యువ దర్శకులు ప్రశాంత్ వర్మ శైలేష్ కొలను సందీప్ రాజ్ తదితరులు హాజరు అయ్యారు. డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ఇన్ స్టాగ్రామ్ వేధికగా షేర్ చేసిన వీడియో చూసిన ప్రతీ ఒక్కరూ వావ్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమా కోసం చాలా రోజులుగా వేచి చూస్తున్నామని చెబుతున్నారు. ఇంకా ఇలా ఎన్ని రోజులు వేచి చూసేలా చేస్తారు.. సినిమా రిలీజ్ డేట్ ఎప్పుడో చెప్పండి సార్ అంటూ అడుగుతున్నారు. కనీసం సినిమాలో హీరో హీరోయిన్లు నటీ నటులు సాంకేతిక సిబ్బంధి ఎవరో అయినా చెప్పండంటూ కామెంట్లు చేస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సినిమా రిలీజ్ చేస్తామని చెప్పినప్పటి నుంచి వెయిట్ చేస్తున్నామని మరికొంత మంది తెలిపారు. ఏది ఏమైనా సినిమా గురించి మరిన్ని అప్ డేట్లు తెలుసుకోవాలంటే మాత్రం ఇంకా కొంత సమయం ఆగాల్సి వచ్చేలా ఉంది. అలాగే డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తీయబోతున్న ఈ పాన్ ఇండియా సినిమా ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.

## ఫస్టాఫ్ అలా సెకండాఫ్ ఇలా కారణమేంటి?



అఖండ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నందమూరి బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి' సంక్రాంతి పందెంలో విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ ఓపెనింగ్స్ సాధించింది. బాలకృష్ణ కెరీర్ లో అత్యధిక ఓపెనింగ్స్ సాధించిందని ట్రేడ్ చెబుతోంది. ఈ విజయానికి ఆనందం వ్యక్తం చేస్తూ చిత్ర దర్శకుడు గోపీచంద్ మలినేని మీడియాతో ముచ్చటించారు. నిజానికి ఈ సినిమాలో బాలయ్యబాబు లుక్ కి ప్రశంసలు దక్కాయి. బాలకృష్ణ గారి లుక్ ని తమ టీమ్ పూర్తి శ్రద్ధతో డిజైన్ చేసిందని దాని కోసం ఎంత కష్టపడ్డారో వివరించారు. బాలకృష్ణగారికి నేను పెద్ద అభిమానిని అని ఎప్పుడూ చెబుతుంటాను. "ఆయన ఇప్పటికీ చాలా అందంగా ఉన్నారు. అతని లుక్ డిజైన్ చేయడంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాను. నల్ల చొక్కా ఇప్పటికీ అతని ఐకానిక్ స్టిల్ గా మారింది. నల్ల చొక్కా గాగుల్స్ నేడు ట్రెండ్ సెట్టర్ గా మారాయి" అని గోపీచంద్ వెల్లడించారు. నాకు రామ్ – లక్ష్మణ్ మాస్టర్స్ తో మంచి అనుబంధం ఉంది. వారు క్రాక్ లోని అన్ని పోరాటాలకు పనిచేశారు. బాలకృష్ణ గారి పల్స్ వారికి తెలుసు. వారు యాక్షన్ పార్ట్ ని ఒక సన్నివేశంలా డిజైన్ చేస్తారు. ఎమోషన్ మిస్ కాకుండా చూసుకుంటారు. యాక్షన్ పార్ట్ కి ఇంత రెస్పాన్స్ రావడానికి కారణం అదేనని తెలిపారు.

## మరోసారి చిక్కుల్లో ప్రభాస్ 'ఆది పురుష్'!



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తొలి మైథలాజికల్ మూవీ 'ఆది పురుష్'. టి సిరీస్ వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీని ఆది నుంచి వివాదాలు చుట్టు ముడుతున్నాయి. ముంబైలో షూటింగ్ జరుగుతున్న సందర్భంగా సెట్ లో అగ్ని ప్రమాదంతో వార్తల్లో నిలిచిన 'ఆది పురుష్' ఇప్పటికీ ఏదో ఒక వివాదంలో చుట్టుకుంటూ వార్తల్లో నిలుస్తూ వస్తోంది. కృతి సనన్ సీత పాత్రలో నటించిన ఈ మూవీని ఓం రౌత్ తెరకెక్కిస్తున్నారు. జపనీస్ యూనిమేషన్ మూవీ 'రామాయణ ది లార్డ్ ఆఫ్ ప్రిన్స్ రామ' స్ఫూర్తితో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని వీఎఫ్ ఎక్స్ వర్క్ జరుపుకుంటున్న ఈమూవీ టీజర్ ని ఇటీవల విడుదల చేయడం సినిమాలోని పాత్రలని డిజైన్ చేసిన తీరుపై దేశ వ్యాస్తంగా విమర్శలు వెల్లు వెత్తాయి. శ్రీరాముడిగా ప్రభాస్ మేకోవర్ రావణ బ్రహ్మగా సైఫ్ అలీఖాన్ ని చూపించిన తీరు.. సీత పాత్రలో కృతి సనన్ ప్రభాస్ ల మధ్య వచ్చే సన్నివేశాలు..సినిమాలోని కొన్ని సన్నిఏవశాల్లో హనుమంతుడి క్యారెక్టర్ మేకోవర్.. ఇలా ప్రతీ విషయంలోనూ సినిమాపై విమర్శలు వెల్లు వెత్తడంతో సినిమా వివాదాస్పదంగా మారింది. దీంతో నష్టనివారణ చర్యలకు పూనుకున్న చిత్ర బృందం గ్రాఫిక్స్ వర్క్ కోసం మరో 100 కోట్లు కేటాయించి రీ వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన గ్రాఫిక్స్ వర్క్ జరుగుతున్న నేపథ్యంలో ఈ మూవీ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ మూవీకి సంబంధించిన టీజర్ ని ఎలాంటి సెన్సార్ లేకుండా ప్రదర్శించారని కుల్దీప్ అనే వ్యక్తి కోర్టుని ఆశ్రయించడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. 'ఆది పురుష్' టీజర్ పై అలహాబాద్ కోర్టుతో కుల్దీప్ అనే వ్యక్తి కేసు వేశాడు. సెన్సార్ బోర్డ్ సర్టిఫికెట్ రాకుండానే టీజర్ ని చిత్ర బృందం విడుదల చేసిందని చిత్ర బృందంపై కేసు వేశాడు. అంతే కాకుండా సీతాదేవి పాత్రలో నటించిన కృతి సనన్ దుస్తులపైనా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. కుల్దీప్ వేసిన పిల్ ని స్వీకరించిన అలహాబాద్ కోర్టు సెన్సార్ బోర్డుకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 21కి వాయిదా వేసింది.































Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com